Regd. No, H 18 విడిప్రతి 0-30 పై. 21-2-69 శుక్రవారం

హైబ్రీడ్ సజ్జవిత్తనాలు
నేషనల్ సీడ్సు కార్పొరేషన్‌వారిచే సర్టిఫైచేయబడి, వారియొక్క సీలుతో వున్న హైబ్రీడు సజ్జ విత్తనములు అమ్మకమునకు సిద్ధముగ వున్నవి.
కిలో 1-కి రూ. 5/- లు.
జెట్టి వెంకటరమణారెడ్డి,
కోవూరు
సోమారెడ్డి సుందరరామిరెడ్డి,
సర్వాణి మెడికల్ స్టోర్సు,
శంకరాగ్రహారం—నెల్లూరు.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 41 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 8

21.2.69 శుక్రవారంనుండి
నెల్లూరు శ్రీ లీలామహల్ లో
Casino Royale
జేమ్సుబాండు గూఢచారులు
కలర్ చిత్రం

# మంత్రివర్గంలో మార్పులు— ఇది కేవలం తెలంగాణామంత్రులు చేయించుకుంటున్న ప్రచారమేనా?

**మా హైదరాబాదు విలేఖరి**

రాష్ట్రంలో అల్లరి అలజడి తగ్గిపోయిన మాట నిజమే. కాని ప్రజల్లో విశ్వాసం కలిగి అనుమానాల నివృత్తి జరిగిందని చెప్పడానికి ఆధారం కనిపించడంలేదు. మళ్ళీ ఎప్పుడైనా ప్రజలు ఆగ్రహావేశాలకు గురి కావచ్చునని తోస్తున్నది.

కోస్తాజిల్లాలో ఆందోళన తగ్గక పోవడం ఇక్కడ విస్మయాన్ని కలిగిస్తున్నది. ఇందుకు కారణం కొందరు రాజకీయవాదులు, పార్టీలుకూడా రంగంలోకి దూకడమేనని, ప్రజల్లో వున్న అసంతృప్తిని తమ బ్రహ్మానందరెడ్డి వ్యతిరేకతకు ఉపయోగించుకుంటున్నారని కూడా భావించబడుతున్నది.

తెలంగాణా ప్రత్యేక రాష్ట్రంగా కోరే విద్యార్థి నాయకులు సమ్మె విరమించి విద్యార్థులంతా తరగతులకు హాజరు కావాలని పిలుపు నిచ్చినప్పటికీ, ఈ నెలాఖరున జరిపించనున్న సదస్సులో తమ భావి కార్యక్రమాన్ని నిర్ణయించుకుంటామని ప్రకటించారు. వీరిలో పలువురికి ఇంకా ఉద్యమాన్ని కొనసాగించాలనే ఉందని తెలుస్తున్నది.

క్రితం వారం ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ విద్యార్థులు దాదాపు 200 మంది ముఖ్యమంత్రిని కలిసివెళ్ళారు. వీరిలో కొందరిని కాకాని వెంకటరత్నం గారు స్వయంగా ప్రత్యేకబస్సులో కాంగ్రెస్ జెండా ఎగురవేసుకుంటూ తీసుకొచ్చారు. వీరంతా నేరుగా "ఆనంద నిలయా" నికే వెళ్ళారు. విద్యార్థుల్లో రెండు వర్గాలవారు చేరి ముఖ్యమంత్రితో దాదాపు మూడుగంటలు చర్చలు చేశారు. కాకానిగారు తీసుకొచ్చిన వర్గం ఉద్యమ విరమణకు సమ్మతించినా, రెండవ వర్గం మాత్రం అంగీకరించలేదు. వీరిలో చాలా మంది ముఖ్యమంత్రిని రాజీనామా పెట్టమని కోరారు. అదేపరిస్థితి, తెలంగాణా జిల్లాల్లో పర్యటించిన తెలంగాణామంత్రులు కూడా ఎదుర్కొనవలసి వచ్చింది. వీరు అంతెలగారడి ఎంత చేసి సమాధానం చెప్పబూనినా, వీరిమాటమీద నమ్మకం హెచ్చుమందికి విద్యార్థులకుగాని ఇతరులకుగాని కలిగిందని చెప్పడానికి వీల్లేదు.

ఈ తెలంగాణా మంత్రులలో ఏనాడు పరస్పర గౌరవం, విశ్వాసంలేవు. వీరి ఈర్ష్యలు ముఖ్యమంత్రికి తెలియనివికావు. ఈసారి మాత్రం అవి పరాకాష్ట నందుకున్నాయని చెప్పవచ్చును. ఏవిధంగానైనా సరే మంత్రివర్గాన్ని పునర్నిర్మాణం చేయించాలని, అప్పుడు తమకుగిట్టనివారిని తొలగించనూవచ్చును, తమలో ఒకరు ఉపముఖ్యమంత్రిపదవి నలంకరించనూ వచ్చునని, ఇందుకోసమే కొందరు విలేఖరుల సహాయంతో అదేపనిగా మంత్రివర్గ మార్పులకోసం ప్రచారం చేయించుకుంటున్నారని రాజకీయ వ్యవహారాలు బాగా తెలిసినవారి అభిప్రాయం. ఇది పత్రికా విలేఖరులకు కాని, రాజకీయ నాయకులకు కాని గౌరవప్రదమైనస్థితికాదు కాని దురదృష్టవశాత్తు ఆంధ్రరాజధానిలో పరిస్థితి ఈ మధ్య ఈ విధంగానేవుంది.

ఆంధ్ర మంత్రులు కొందరి ప్రవర్తన కూడా ముఖ్యమంత్రికి ఏమాత్రం ఉపయోగకరంగా కనిపించడంలేదు. రామలింగరాజు, టి. వి. రఘువులు మొదలైన వారు చేస్తున్న ప్రసంగాలు ప్రజలను మరింత రెచ్చగొట్టేటట్టుగా వున్నాయి కానీ ప్రజాభిప్రాయం సక్రమంగా ఏర్పడడానికి దోహదంగాలేదు. వీరిలో పలువురికి

— కొరవ 7 వ పేజీలో

# రేపు జూన్లో శ్రీహరికోట రాకెట్ స్టేషన్

## రోడ్డు పూర్తి చేయడానికి 4 లక్షలు మంజూరు

అన్ని 'అడ్డంకులూ' దాటుకుని నెల్లూరు జిల్లా శ్రీహరికోట దీవుల్లో రాకెట్ ప్రయోగ కేంద్రం (Rocket launching station) వచ్చే జూన్లోనే ఏర్పడుతుందనేవార్త నెల్లూరు మండలవాసుల్ని ఆనందపర్చింది. ఈ జూన్లో ఆ దీవుల్లో రాకెట్ ప్రయోగ కేంద్రం ప్రారంభం కావడం, ప్రారంభమైన సంవత్సరానికి అంటే 1970 జూన్ కల్లా శ్రీహరికోట దీవుల నుండి ఏకంగా రాకెట్ ప్రయోగించడం కూడా జరుగుతుందట.

ఈ రాకెట్ కేంద్రం కోసంగా రాష్ట్ర ప్రభుత్వం అణుశక్తిశాఖ వారికి 800 ఎకరాల భూమి స్వాధీనంచేయడం, ఎలక్ట్రిసిటీశాఖవారు వెంటనే 12 మైళ్ళనుండి

— కొరవ 7 వ పేజీలో

నెల్లూరుజిల్లా కావలితాలూకా కొండబిట్రగుంట బిలకూటక్షేత్రములో వేంచేసియున్న

శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామివారి

## బ్రహ్మోత్సవములు

**26-2-69 తేదినుండి 4-3-69 తేదివరకు జరుగును.**

—: కార్యక్రమ వివరము :—

26-2-69 తేది అంకురారోపణము
27-2-69 తేది ధ్వజారోహణము
28-2-69 తేది రాత్రి హనుమంతుసేవ
1-3-69 తేది రాత్రి గరుడసేవ
2-3-69 తేది రాత్రి ఏనుగసేవ
ఉదయం మ్రొక్కుబడులు. సా. 4 గం. తెప్పవుత్సవం
ఫిబ్రవరి 26, 27, 28 తేదులలో ప్రముఖులచే హరికథలు

మార్చి 1, 2, తేదులలో నాదస్వరకచ్చేరి
నాదస్వరజ్యోతి, నాదస్వర విద్వాన్ తిరువళ్లూరు జగన్నాథం,
డోలు విద్యాసాగర సి. యమ్. మునిరామయ్య అండ్ పార్టీవారిచే

మార్చి 3 తేది భరతనాట్యం
ప్రఖ్యాత సినీనాట్యతార కుమారి యడవల్లి రమ (కూచిపూడి డ్యాన్సర్) చే.

3-3-69 తేది రాత్రి అలకలదోపు
,, ఉ. 8 గం. కళ్యాణం
,, మ. 2 గం. రథోత్సవము
4-3-69 తేది ఏకాంతసేవ

మార్చి 4 తేది
ప్రఖ్యాత సినీ నేపథ్యగాయకుడు శ్రీ ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యంగారిచే
పాటకచ్చేరి జరుగును.

ప్రతిరోజు కార్యక్రమం రాత్రి 8 గంటలకు ప్రారంభించబడును. కావున భక్తులెల్లరు విచ్చేసి స్వామివారిని సేవించి, స్వామివారి కృపకు పాత్రులు కావలసినదిగా ప్రార్థించుచున్నాము.

కోర్సపాటి గోపాలరెడ్డి, ఛైర్మెన్ - ట్రస్టుబోర్డు.

